
అధ్యక్షులు
థామస్ ఎస్. మాన్సన్ చేత



# "నా యొద్ద నేర్చుకొనుడి"

యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘములో, మనందరము బోధకులము, విద్యార్థులము. ప్రభువు యొద్దనుండి అందరికి ఈ మృదు ఆహ్వానము వచ్చుచున్నది "నా యొద్ద నేర్చుకొనుడి . . . అప్పుడు మీ ప్రాణాలకు విశ్రాంతి దొరుకును."[1]

బోధించుటకు, నేర్చుకొనుటకు, ఆవిధంగా చేయుటకు రక్షకుని మన మార్గదర్శిగా చూసే తమ ప్రయత్నాలను యోచించాలని కడవరి దిన పరిశుద్ధులందరిని నేను ఆహ్వానిస్తున్నాను. ఈ "దేవుని యొద్దనుండి వచ్చు బోధకుడు"[2] వట్టి బోధకుడు మాత్రమే కాదని మనమెరిగియున్నాము. ప్రభువైన దేవుని మన పూర్ణ హృదయాలతో, పూర్ణాత్మలతో, పూర్ణ బలములతో, పూర్ణ మనస్సులతో ప్రేమించాలని బోధించిన ఆయన గొప్ప బోధకుడు మరియు మన పరిపూర్ణ జీవనానికి మాదిరి.

"వచ్చి నన్ను వెంబడించుడి,"[3] అని చెప్పిన ఆయన "మీ కొరకు మాదిరినుంచెను."[4]

## మీరు పరివర్తన చెందనట్లైతే

మత్తయిలో లిఖించబడిన సరళమైనది గొప్ప సత్యమును యేసు క్రీస్తు బోధించెను. ఆయన, ఆయన శిష్యులు రూపాంతర కొండనుండి దిగివచ్చినప్పుడు, వారు గలిలయ వద్ద ఆగి, తరువాత కపెర్నహూముకు వెళ్ళిరి. అక్కడ ఆయన శిష్యులు ఈవిధంగా అడుగుటకు వచ్చిరి:

"పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడు?

"ఆయన యొక చిన్న బిడ్డను తన యొద్దకు పిలిచి, వారి మధ్యను నిలువబెట్టి యిట్లనెను,

"మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."[5]

సంఘములో, సువార్త బోధన యొక్క ఉద్దేశము అది గృహములోనైనా, తరగతి గదిలోనైనా లేదా సువార్తపరిచర్యలోనైనా దేవుని పిల్లల మనస్సులలో సమాచారమును క్రుమ్మరించడము కాదు. ఒక తల్లి తండ్రి, బోధకుడు లేదా మిషనరీకి ఎంత తెలుసో చూపించడం కాదు. అది రక్షకుడు లేదా ఆయన సంఘము గురించి కేవలం జ్ఞానాన్ని పెంచడం కాదు.

బోధన యొక్క ప్రాథమిక లక్ష్యము పరలోక తండ్రి యొక్క కుమారులు మరియు కుమార్తెలు ఆయన యొద్దకు తిరిగి చేరి, ఆయనతో నిత్యజీవమును ఆనందించుటలో సహాయపడుట. దీనిని చేయుటకు, సువార్త బోధన వారిని అనుదిన శిష్యరికము మరియు

పవిత్ర నిబంధనల మార్గములో ప్రోత్సహించుట. ఆ లక్ష్యమేమనగా సువార్త సూత్రాలను జీవించుటకు, ఆలోచించుటకు, భావించుటకు, ఏదైనా చేయుటకు వ్యక్తులను ప్రేరేపించుట. ఆ ఉద్దేశమేమనగా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసమును పెంపొందించుకొని ఆయన సువార్తకు పరివర్తన చెందుట.

దీవించి, పరివర్తన కలిగించి, రక్షించే బోధన రక్షకుని మాదిరిని అనుకరించే బోధన. రక్షకుని మాదిరిని అనుకరించే బోధకులు వారు బోధించే వారిని ప్రేమించి, సేవచేస్తారు. దైవిక సత్యముతో కూడిన నిత్య పాఠాలతో వారిని ఆలకించేవారిని వారు ప్రేరేపిస్తారు. అనుకరించుటకు తగిన జీవితాలను వారు జీవిస్తారు.

## ప్రేమించుట మరియు సేవచేయుట

రక్షకుని పరిచర్య అంతా పొరుగువాని ప్రేమకు నిదర్శనమయ్యెను. నిజానికి, ఆయన ప్రేమ మరియు ఆయన సేవ తరచు ఆయన పాఠములయ్యేను. ఆ విధముగానే, నాకు బాగా జ్ఞాపకమున్న బోధకులు తమ విద్యార్థులను తెలుసుకొని, ప్రేమించి, సంరక్షించినవారే. వారు తప్పిపోయిన గొఱ్ఱెలను వెదకిరి. నేనెల్లప్పుడు జ్ఞాకపముంచుకొనే జీవిత పాఠాలను వారు బోధించారు.

అటువంటి ఒక బోధకురాలు లూసీ గెర్ట్. ఆమె విద్యార్థులందరూ ఆమెకు తెలుసు. ఒక ఆదివారము రానివారు లేదా అసలు రానివారిని మర్చిపోకుండా ఆమె విచారించేది. ఆమె మమ్మల్ని లక్ష్యపెట్టేదని మాకు తెలుసు. ఆమెను, ఆమె బోధించిన పాఠాలను మాలో ఎవరూ మర్చిపోలేదు.

అనేక సంవత్సరాల తరువాత, లూసీ తన జీవితపు ఆఖరి గడియలలో ఉన్నప్పుడు, ఆమెను నేను కలిసాను. చాలా కాలం క్రితం ఆమె మా బోధకురాలిగా ఉన్నప్పటి దినాలను మేము గుర్తుచేసుకున్నాము. మా తరగతిలోని ప్రతి ఒక్కరి గురించి మాట్లాడి, వారిలో ప్రతి ఒక్కరు ఇప్పుడు ఏమి చేస్తున్నారో చర్చించాము. ఆమె ప్రేమ, సంరక్షణ ఒక జీవిత కాలము విస్తరించింది.

సిద్ధాంతము మరియు నిబంధనలలో కనుగొనబడు ప్రభువు ఉత్తరువు నాకు ఇష్టము:

"పరలోక రాజ్యపు సిద్ధాంతమును ఒకరికొకరు బోధించమని నేను మీకొక ఆజ్ఞనిచ్చుచున్నాను.

"మీరు శ్రద్ధగా బోధించుడి మరియు నా కృప మీకు తోడైయుండును."[6]

ఆమె అలయక ప్రేమించెను గనుక లూసీ గెర్ట్ శ్రద్ధగా బోధించెను.

## నిరీక్షణను మరియు సత్యమును ఇవ్వండి

అపొస్తలుడైన పేతురు ఇలా ఉపదేశించెను, "మీలో ఉన్న నిరీక్షణనుగూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సమాధానము చెప్పుటకు సిద్ధముగా ఉండుడి."[7]

ఒక బోధకుడు ఇవ్వగల గొప్ప నిరీక్షణ యేసు క్రీస్తు సువార్త సత్యాలలో కనుగొనగలము.

"మరియు మీరు నిరీక్షించుచున్నది దేని కొరకైయున్నది?" అని మొరోనై అడిగెను. "ఇదిగో నేను మీతో చెప్పునదేమనగా —క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము మరియు ఆయన పునరుత్థానపు శక్తి ద్వారా నిత్యజీవమునకు లేపబడుటకు మీరు నిరీక్షణ కలిగియుండవలెను; మరియు ఇది వాగ్దానము ప్రకారము ఆయనలో మీ విశ్వాసమును బట్టియైయున్నది."[8]

బోధకులారా, మీ స్వరములెత్తి దైవసమూహము యొక్క నిజ స్వభావమును గూర్చి సాక్ష్యము చెప్పుడి. మోర్మన్ గ్రంథము గూర్చి మీ సాక్ష్యమును ప్రకటించుడి. రక్షణ ప్రణాళికలో కలిగియున్న మహిమకరమైన, సుందరమైన సత్యాలను తెలియజేయండి. సంఘము ఆమోదించిన మెటీరియల్‌ను మరి ముఖ్యముగా లేఖనాలను యేసు క్రీస్తు యొక్క పునఃస్థాపించబడిన సువార్త సత్యాలను వాటి స్వచ్ఛతలోను, సరళతలోను బోధించండి. "లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్నుగూర్చి సాక్ష్యమిచ్చు చున్నవి" అనే రక్షకుని ఉత్తరువును జ్ఞాపకము చేసుకొనండి."[9]

ఈ జీవితములో ఏది ముఖ్యమో, ఏది అసలైనదో తెలుసుకొనుటకు దేవుని పిల్లలకు సహాయము చేయండి. నిత్య జీవపు మార్గములో వారిని సురక్షితముగా ఉంచు దారులను ఎన్నుకొనుటకు కావలసిన బలాన్ని పెంపొందించుకొనుటకు వారికి సహాయపడండి.

సత్యాన్ని బోధించండి, మరియు పరిశుద్ధాత్మ మీ ప్రయత్నాలలో తోడుగాఉండును.

**"నా యొద్ద నేర్చుకొనుడి"**

యేసు క్రీస్తు తన తండ్రికి పరిపూర్ణముగా విధేయతకలిగి మరియు లోబడియుండెను గనుక, ఆయన "జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయ యందును వర్థిల్లు చుండెను."[10] ఆవిధముగా చేయుటకు మనకు సంకల్పము కలదా? యేసు "కృపకు కృపను" పొందినట్లే[11] సువార్తను నేర్చుకొను మన ప్రయత్నాలలో దేవునినుండి వెలుగును, జ్ఞానమును సహనముతోను, పట్టువిడువక వెదకవలెను.

ఆలకించుట అనేది నేర్చుకొనుటలో ఆవశ్యకమైన మూలకము. బోధింపబడుటకు సిద్ధపడుచున్నప్పుడు, పరిశుద్ధాత్మనుండి మనం ప్రార్థనా పూర్వకముగా ప్రేరేపణను, నిర్థారణను వెదకుతాము. మనం లోతుగా ఆలోచిస్తాము, ప్రార్థిస్తాము, సువార్త పాఠాలను అన్వయించుకొంటాము మరియు మనయెడల తండ్రి చిత్తాన్ని అపేక్షిస్తాము.[12]

యేసు "అనేక సంగతులను ఉపమానరీత్యా బోధించెను,"[13] దానిని వినుటకు చెవులును, చూచుటకు కన్నులు కావాలి. మనం యోగ్యతగా జీవించినప్పుడు, పరిశుద్ధాత్మ యొక్క గుసగుసలను మరింతగా వినగలము, అది "[మనకు] అన్ని సంగతులను బోధించును, సమస్తమును [మనకు] జ్ఞాపకము చేయును."[14]

"నా యొద్ద నేర్చుకొనుడి" అనే ప్రభువు మృదువైన ఆహ్వానానికి స్పంధించినప్పుడు, ఆయన దైవిక శక్తిలో పాలుపొందినవారౌతాము. కాబట్టి మనమేవిధముగా బోధించాలని మరియు మనమేవిధంగా నేర్చుకోవాలని మన మాదిరియైన ఆయన కోరుచున్నారో ఆవిధంగా ఆయనను వెంబడించడం ద్వారా మనం విధేయతాత్మతో ముందుకు సాగుదాము.

**వివరణలు**

1. మత్తయి 11:29.
2. యోహాను 3:2.
3. లూకా 18:22.
4. 3 నీఫై 18:16.
5. మత్తయి 18:1–3; అవధారణ చేర్చబడినది.
6. సిద్ధాంతము మరియు నిబంధనలు 88:77–78.
7. 1 పేతురు 3:15.
8. మొరోనై 7:41.
9. యోహాను 5:39
10. లూకా 2:52.
11. సిద్ధాంతము మరియు నిబంధనలు 93:12.
12. యోహాను 5:30.
13. మార్కు 4:2.
14. యోహాను 14:26.

**ఈ సందేశము నుండి బోధన**

"బోధించుటకు, నేర్చుకొనుటకు, ఆవిధంగా చేయుటకు రక్షకుని మన మార్గదర్శిగా చూసే [మన] ప్రయత్నాలను యోచించాలని" అధ్యక్షులు మాన్సన్ మనల్ని ఆహ్వానిస్తున్నారు. యేసు క్రీస్తు బోధించిన మరియు నేర్చుకొనిన విధానాలను తెలుసుకొనుటకు మీరు దర్శించేవారితో లేఖనాలను వెదకుటను మీరు పరిగణించవచ్చు. అధ్యక్షులు మాన్సన్ అవలోకించిన మత్తయి 11:29, యోహాను 5:30, మార్కు 4:2 వంటి కొన్ని లేఖనాలతో మీరు ప్రారంభించవచ్చును. క్రీస్తు గురించి మీరు నేర్చుకొనినవి "ఆయన దైవిక శక్తిలో పాలివారిగా అగుటకు" మీకేవిధంగా సహాయపడగలవో మీరు చర్చించవచ్చును.

## పిల్లలు

**యేసు క్రీస్తు గురించి నేర్చుకొనుట**

యేసు నిజముగా ఉన్నారని, మనల్ని ప్రేమిస్తున్నారని తెలుసుకొనుటలో సహాయపడుటకు పరిశుద్ధాత్మ మనకు సమాధానకరమైన భావనలనిచ్చును. యేసు క్రీస్తు గురించి మీరు నేర్చుకొనిన దానిని వ్రాయండి లేదా గీయండి.

© 2016చే అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *First Presidency Message, March 2016* యొక్క అనువాదము. Telugu. 12863 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# దేవుని స్వరూపమందు సృష్టించబడెను.

ప్రార్థనాపూర్వకముగా ఈ అంశాలను చదివి, ఏవి పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకండి. “కుటుంబము:లోకమునకు ఒక ప్రకటన” అర్థము చేసుకొనుట దేవునియందు మీ విశ్వాసాన్ని వృద్ధిచేసి, దర్శించి, బోధించుట ద్వారా మీరు కావలికాయు వారిని దీవించును? మరిన్ని వివరాలకొరకు *reliefsociety.lds.org* దర్శించండి.

“దేవుడు మన స్వరూపమందు, మన పోలికె చొప్పున నరులను చేయుదము . . .

“దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను, దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను, పురుషునిగాను వారిని సృజించెను” (ఆదికాండము 126–27).

దేవుడు మన పరలోక తండ్రి మరియు ఆయన తన స్వరూపమందు మనల్ని సృజించెను. ఈ సత్యము గురించి అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ గారు ఇలా చెప్పెను “మన ప్రార్థనలను వినే చెవులను పరలోక తండ్రి కలిగియున్నారు. మన క్రియలను చూచే కన్నులను ఆయన కలిగియున్నారు. మనతో మాట్లాడే నోటిని ఆయన కలిగియున్నారు. ప్రేమను, జాలిని భావించే హృదయాన్ని ఆయన కలిగియున్నారు. ఆయన నిజముగా ఉన్నారు. ఆయన సజీవులు. మనం ఆయన స్వరూపమందు సృజించబడిన ఆయన పిల్లలము. మనం ఆయన పోలికలో ఉన్నాము, ఆయన మన పోలికలో ఉన్నారు.”[1]

“కడవరి దిన పరిశుద్ధులు జనులందరిని దేవుని పిల్లలుగా పూర్తి మరియు సంపూర్ణ భావములో చూస్తారు; ప్రారంభము, స్వభావము, సామర్థ్యములో ప్రతి వ్యక్తిని దైవికముగా పరిగణిస్తారు.”[2] ప్రతి ఒక్కరు “పరలోక తల్లిదండ్రుల ఆత్మీయ కుమారుడు లేదా కుమార్తె.”[3]

“[ప్రవక్తయైన] జోసెఫ్ స్మిత్ దేవుడు ఆయన పాలుపొందు మహోన్నత స్థితినే ఆయన పిల్లలు పొందాలని కోరుచున్నారని కూడా నేర్చుకొనెను.”[4] దేవుడు చెప్పినట్లుగా, “ఇదిగో నరునికి అమర్త్యత్వము మరియు నిత్యజీవమును తెచ్చుటయే నా కార్యము, నా మహిమయై యున్నది” (మోషే 1:39)

### *అదనపు లేఖనాలు*

ఆదికాండము 1:2627; 1 కొరింథీయులు 3:17; సిద్ధాంతము మరియు నిబంధనలు 130:1.

### లేఖనాలనుండి

మోర్మన్ గ్రంథములో జెరెడ్ యొక్క సహోదరుడు జెరడీయులను జలముల గుండా వాగ్దాన దేశమునకు కొనిపోవుటకు రూపించబడిన ఎనిమిది పడవలకు వెలుగు కొరకు ఒక మార్గాన్ని వెదకెను. ఆయన “రాతినుండి పదహారు చిన్న రాళ్ళను కరిగించెను” మరియు “అవి చీకటిలో వెలుగును ఇచ్చునట్లు” దేవుడు తన వేలితో “ఈ రాళ్ళను తాకాలని” ప్రార్థించెను. మరియు దేవుడు “తన చెయ్యిచాపి ఆ రాళ్లను ఒకదాని తరువాత ఒకటి తాకెను.” జెరెడ్ సహోదరుని కళ్ళ యెదుట నుండి తెర తొలగించబడి “అతడు ప్రభువు చేతి వ్రేలిని చూసెను; అది మనుష్యుని వ్రేలివలె ఉండెను . . .

“మరియు ప్రభువు అతనితో — నేను చెప్పబోవు మాటలను నీవు నమ్ముచున్నావా? అని అడిగెను.

“అప్పుడతడు అవును ప్రభువా అని సమాధానమిచ్చెను.

మరియు “ప్రభువు (జెరెడ్ యొక్క సహోదరునికి) తనను తాను కనపరచుకొని” ఇలా చెప్పెను, “నీవు నా స్వంత స్వరూపమందు సృష్టించబడియున్నావని చూచుచున్నావా? మనుష్యులందరు ఆదియందు నా స్వంత స్వరూపమందు సృష్టించబడియుంటిరి.” (ఈథర్ 3:1–17 చూడండి.)

### వివరణలు

1. థామస్ ఎస్. మాన్సన్, “I Know That My Redeemer Lives,” in Conference Report, ఏప్రిల్. 1966, 63.
2. సువార్త అంశములు, “Becoming Like God,” మోషే 7 :31–37 కూడా చూడండి.
3. “కుటుంబము: లోకమునకు ఒక ప్రకటన,” లియహోనా, నవం. 2010, 129.
4. సువార్త అంశములు, “Becoming Like God,” see also *Teachings of Presidents of the Church: Joseph Smith* (2007), 221.

### *దీనిని పరిగణించండి*

ప్రతి ఒక్కరు దేవుని ప్రతిరూపములో సృష్టించబడి యున్నారని తెలుసుకొనుట ఇతరులతో మన సహవాసములో ఉపయోగపడుతుంది?

© 2016చే అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలో ముద్రించబడింది.
ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *Visiting Teaching Message, March 2016* యొక్క అనువాదము. Telugu 12863 421